వరంగల్ పశ్చిమ

ఆంధ్రజ్యోతి 19

వరంగల్ అర్బన్ •
గురువారం 10 మే 2018

www.andhrajyothy.com

## కిట్స్‌కు ఐఐటీ బాంబే రిమోట్ సెంటర్

**హసన్‌పర్తి, మే 9:** ఎర్రగట్టు గుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఐఐటీ బాంబే రిమోట్ సెంటర్‌కు అనుమతి ఇచ్చినట్లు కళాశాల డైరెక్టర్ వై.మనోహర్ తెలిపారు. ముంబాయి నుంచి వచ్చిన టీం రెండు రోజుల పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఫెసిలిటీస్‌ను పరిశీలించారన్నారు. రిమోట్ సెంటర్ ద్వారా యువ ఇంజనీరింగ్ అధ్యాపకులు సాంకేతిక విషయ పరిజ్ఞానాన్ని పెంపొందింపజేసుకోవచ్చన్నారు. ముంబాయి ఐఐటీ సాంకేతిక పరిశోధన అంశాలపై డిజిటల్ సెమినార్ హాల్స్‌లో అధ్యాపకులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

జిల్లా వార్తలు | గురువారం | 10, మే 2018

6 మన తెలంగాణ

## కిట్స్‌లో ఐఐటి బాంబే రిమోట్ సెంటర్

**మన తెలంగాణ/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ పరిధి 57వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటి బాంబే రిమోట్ సెంటర్ ఎన్‌ఎం ఈఐసిటి ట్రేయిన్ 10 వేల టీచర్స్ ప్రోగ్రాం స్టూడియో టీం ముంబాయి నుంచి వరంగల్ కిట్స్‌ను ఇన్‌ఫ్రాస్ట్రక్చురల్ ఫెసిలిటీస్ రెండు రోజుల పాటు క్షుణ్ణంగా పరిశీలించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్‌నెట్ ద్వారా కళాశాలకు ఐఐటి బాంబే రిమోట్ సెంటర్‌ను కన్ఫర్మేషన్ ఇచ్చారన్నారు. ఈ పది వేల టీచర్స్ ప్రోగ్రాం ఐఐటి ముంబాయి ప్రముఖ అత్యాధునిక సౌకర్యాలు ఉన్న కిట్స్ లాంటి కళాశాలలో యువ ఇంజనీరింగ్ అధ్యాపకులకు సాంకేతిక విషయ పరిజ్ఞానాన్ని పెంపొందింప చేస్తారని తెలిపారు. ఐఐటి ముంబాయి వారు వివిధ అత్యాధునిక, సాంకేతిక పరిశోధన అంశాలపై డిజిటల్ సెమినార్ హాల్స్‌లో శిక్షణను అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, డీన్‌లు కలిసి ఎడ్యుకేషన్ టెక్నాలజీ సెంటర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీహరిరావు, బాలరాజు, పిఆర్‌ఓ ప్రభాకరచారి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.